


సదస్సులో పాల్గొన్న ఆండ్రూ బుల్టన్, మైక్ నితివ్‌రియానక్ తదితరులు

# మధుమేహంపై 'ఐబీహెచ్ఐ' సదస్సు

**చెన్నై, న్యూస్‌టుడే:** మధుమేహానికి సంబంధించి 'ఇండో- బ్రిటిష్ హెల్త్ ఇన్‌స్టిట్యూట్' ఆధ్వర్యంలో రెండు రోజుల సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. మధుమేహానికి సంబంధించి భారత్‌లో చేపడుతున్న చికిత్సలు, నిరుపేదలకు అతి తక్కువ ఖర్చులో అందుబాటులోకి తీసుకొచ్చే విధానాలపై ప్రతినిధులు చర్చించారు. సదస్సులో నగరంలోని బ్రిటిష్ దౌత్య కార్యాలయ డిప్యూటీ హైకమిషనర్ మైక్ రితివ్ నియానక్, ఆరోగ్య శాఖమంత్రి అన్నాసెట్రీ, మాంచెస్టర్ రాయల్ ఇన్‌ఫార్మరీ ప్రొఫెసర్ ఆండ్రూ బౌట్రాన్, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి కేశవ్ దేశిరాజ్, ఐబీహెచ్ఐ వ్యవస్థాపకులు, మియాట్ ఆసుపత్రుల సంయుక్త ఎండీ డాక్టర్ పృథ్వీ మోహన్‌దాస్, ఎంవీ డయాబెటిక్స్ మేనేజింగ్ డైరెక్టర్ విజయ్ విశ్వనాథన్ తదితరులుపాల్గొన్నారు. సదస్సు శనివారం కూడా కొనసాగనుంది.